RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

Malkajgiri | Volume: 3 | Issue: 321 | Tuesday, April 14, 2026 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 321 | మంగళవారం, ఏప్రిల్ 14, 2026 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చ్‌ఛార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331

## ఒక్క మహిళనూ అధ్యక్షురాలిగా నియామించలేదు: సిఎం



**హైదరాబాద్:** భారతీయ జనతా పార్టీ...అధ్యక్షురాలిగా ఒక్క మహిళ నియామకం జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 1980 ఏప్రిల్ 6 బిజెపి ఏర్పాటైందని.. అప్పటి నుంచి మొత్తం 15 మంది బిజెపి అధ్యక్షుల నియామకం జరిగిందని.. కాని ఇప్పటి వరకు ఆ పార్టీ అధ్యక్షురాలిగా ఒక్క మహిళ నియామకం జరగలేదని విమర్శించారు. దీనిబట్టే.. బిజెపికి మహిళ పట్ల గౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. సోమవారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా..? అని ప్రశ్నించారు. "బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలి. బండి సంజయ్ వ్యాఖ్యలు దక్షణాది రాష్ట్రాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారు. దక్షణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం. పార్లమెంట్ లో బిల్లు ను ఎలా ఆమోదిస్తారో చూస్తాం. 60 యేళ్లలో మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది. 46 యేళ్లలో ఒక్క మహిళ ను పార్టీ అధ్యక్షురాలి ని బీజేపీ చేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ పదవి కూడా ఇవ్వలేదు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీ లక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు. స్వాతంత్ర్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే. యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతు లుగా నిలబడాల్సి వస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదు. అన్ని దక్షణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు దీనిపైన లేఖ రాస్తాను" అని పేర్కొన్నారు.

## బిహార్‌లో బీజేపీ తొలి ముఖ్యమంత్రి ఎవరు?

**పాట్నా:** బిహార్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన తొలి ముఖ్యమంత్రిని మంగళవారం ఎంపిక చేసే అవకాశం ఉందని పార్టీ నేతలు వెల్లడించారు. అధికార బదిలీ ప్రక్రియను సులభతరం చేయడానికి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్ పట్నాకు రానున్నట్లు సమాచారం. నూతన శాసనసభ పక్ష నాయకుడి ఎన్నిక కోసం కేంద్ర పరిశీలకుడిగా నియమితులైన చౌహాన్, రాష్ట్ర పర్యటనకు రానున్న రోజు, జేడీయూ అధ్యక్షుడు నితీష్ కుమార్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా సమర్పించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇటీవలే రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నితీష్ కుమార్, ఉదయం 11 గంటలకు జరగనున్న చివరి కేబినెట్ సమావేశం అనంతరం గవర్నర్‌ను కలసి రాజీనామా సమర్పించనున్నట్లు సమాచారం. బీజేపీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ సారోగి మాట్లాడుతూ, శివరాజ్ సింగ్ చౌహాన్ రేపు పట్నాకు వస్తారు. ఆయన సమక్షంలో బీజేపీ ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకుంటారు అని తెలిపారు. అయితే, అధికార మార్పిడి నేపథ్యంలో పార్టీ నేతలు జాగ్రత్తగా స్పందిస్తున్నారు.

మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రస్తుత మంత్రి దిలీప్ జైస్వాల్ మాట్లాడుతూ, ఇది భావోద్వేగ క్షణం. నితీష్ కుమార్ కొత్త ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు. 243 సభ్యుల బిహార్ అసెంబ్లీలో ఎన్డీఏకు 202 సీట్లతో ఘన మెజారిటీ ఉంది. ఇందులో బీజేపీకి 89 సీట్లు ఉండగా, జేడీయూకు 85 సీట్లు ఉన్నాయి. మిగతా సీట్లను చిన్న మిత్రపక్షాలు ఆక్రమించాయి. కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్‌చౌదరి పేరు ముందంజలో ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే, ఆయన గతంలో ఆర్జేడీ, జేడీయూ పార్టీల్లో పని చేసిన నేపథ్యాన్ని కొందరు నేతలు ప్రస్తావిస్తున్నారు. మరోవైపు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్‌పేరు కూడా వినిపిస్తోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, కొత్త ముఖ్యమంత్రి ఓబీసీ లేదా దళిత వర్గానికి చెందినవారే అయ్యే అవకాశముందని భావిస్తున్నారు. బిహార్ రాజకీయాల్లో సామాజిక సమీకరణలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు.

మరోవైపు, నితీష్ కుమార్ కుమారుడు నిశాంత్ రాజకీయ ప్రవేశంపై కూడా చర్చ జరుగుతోంది. ఇటీవలే జేడీయూలో చేరిన ఆయనను ఉప ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉందని కొందరు భావిస్తుండగా, అనుభవం సంపాదించిన తరువాతే పెద్ద బాధ్యతలు ఇవ్వాలని మరో వర్గం అభిప్రాయపడుతోంది. ఇక నితీష్ కుమార్ కుటుంబం అధికారాన్ని కోల్పోయే పరిస్థితిని సమన్వయంగా స్వీకరిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి అధికార నివాసమైన అన్నే మార్గ్ నుంచి వారి సామగ్రి తరలింపు జరుగుతుండగా, త్వరలోనే ఆ నివాసంలో కొత్త ముఖ్యమంత్రి ప్రవేశించనున్నారు.


## 50 శాతం సీట్లు పెంచాలని మోడీకి ఏ దేవుడు చెప్పాడు: సిఎం




**హైదరాబాద్:** మహిళ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ల రెండు అంశాలను బిజెపి కలిపి రాజకీయం చేస్తోందని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన డీ-లిమిటేషన్‌పై మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. "మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు కీలకమైన అంశాలు. రెండు అంశాలు దేశ ప్రజలందరికీ సంబంధించిన కీలక అంశాలు. బిజెపి మాత్రం తమ సొంత వ్యవహారం అన్నట్లుగా వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాలు తమకు సహకరించడం లేదని బిజెపి దుష్ప్రచారం చేస్తోంది. మహిళలకు రాజకీయ హక్కులు మొట్టమొదట కల్పించిందే కాంగ్రెస్. మొదట ఓటు హక్కు, తర్వాత రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించింది" అని అన్నారు. రాజ్యంగబద్ధ పదవులను కూడా మహిళలకు ఇచ్చి గౌరవించింది కాంగ్రెస్ పార్టీ అని సిఎం అన్నారు. "స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల బిల్లును 2013లోనే సోనియా గాంధీ ప్రవేశపెట్టారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన అమలు చేయాలని ఎన్డిఎ చూస్తోంది. 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన డీలిమిటేషన్, మహిళ రిజర్వేషన్లను చేయాలనేది మా డిమాండ్. ఈ రెండింటిని కలపటం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉంది. 33 శాతం మహిళ రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. మహిళ రిజర్వేషన్లను ఆర్నెళ్లలోనే అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నాం" అని సిఎం పేర్కొన్నారు. నాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయని సిఎం అన్నారు. "దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోడీ కొత్త ప్రతిపాదన తీసుకువచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామని మోడీ చెప్తున్నారు. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సీట్లు భారీగా పెరగనున్నాయి. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుంది. సీట్ల పెంచు తర్వాత దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు 195 అవుతాయి. సీట్ల పెంపు తర్వాత ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కు పెరుగుతుంది" అని సిఎం తెలిపారు.

ఎన్డిఎ ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏ మాత్రం ప్రాధాన్యం దక్కటం లేదని సిఎం ధ్వజమెత్తారు. "కేంద్రంలోని కీలకశాఖల్లో ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వటం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు. సీట్లు 50 శాతం పెంచాలని మోడీకి ఏ దేవుడు చెప్పాడు. 50 శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం పెంచుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా బిజెపి వెళ్తోంది. మహిళ బిల్లును అడ్డుపెట్టుకుని డీ లిమిటేషన్ చేయొద్దు. ప్రస్తుత సీట్ల ప్రకారమే చట్ట ప్రకారమే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి" అని సిఎం స్పష్టం చేశారు.

## సముద్ర యుద్ధానికి రంగం సిద్ధం?



**పశ్చిమాసియా / ఇరాన్:** పశ్చిమాసియా యుద్ధం ఇప్పుడు మలుపు తిరిగింది. ఇరాన్‌కు చెందిన అన్ని రేవుల దిగ్బంధం చేస్తామని తీర ప్రాంత బ్లాకేడ్‌కు దిగుతామని అమెరికా సైన్యం సోమవారం ప్రకటించింది. అంతకు ముందు పాకిస్థాన్‌లో శాంతి చర్చల విఫలం తరువాత ప్రెసిడెంట్ ట్రంప్ హర్మ్యాజ్ దిగ్బంధం తప్పదని హెచ్చరించారు. పైగా ఇరాన్ నౌకలు ఎక్కడా తిరగకుండా అడ్డుకుంటామని తమ సముద్ర మార్గ యుద్ధ వ్యూహం వెలువరించారు. ఇందుకు అనుగుణంగానే ఇప్పుడు అమెరికా నౌకాదళాలు రంగంలోకి దిగాయి. ఈ చర్యపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. అమెరికా ఈ చర్యలకు దిగితే తమ సైన్యం పర్షియన్ గల్ఫ్ పోర్టులను దిగ్బంధిస్తుందని హెచ్చరించారు. అంతర్జాతీయ సముద్ర జలాల్లో నౌకల రాకపోకలపై ఆంక్షలు బెదిరింపులు కుదరవని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జిసి) ప్రకటించింది. పర్షియన్ గల్ఫ్ లేదా ఒమన్ గల్ఫ్ వెంబడి భద్రత అనేది అందరికీ వర్తించేది లేదా ఎవరికి భద్రత ఉండకూడదని స్పష్టం చేశారు.

హర్మ్యాజ్‌పై నౌకల రాకపోకల భద్రతను తాము పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇప్పుడు ఇరాన్ రేవులు, తీర ప్రాంతాల బ్లాకేడ్‌కు రంగం సిద్ధం అయింది. చర్చల విఫలం తరువాత ఇరాన్, అమెరికాలు ఇప్పుడు మరింత తీవ్రస్థాయిలో తలపడేందుకు కసరత్తులు చేపట్టాయి. ఇరాన్ నౌకలు ఏవీ అంగుళం కూడా కదలలేవని యుఎస్ దళాలు స్పష్ట చేశాయి. దీనికి ప్రతిగా ఇరాన్ తీవ్రస్థాయిలో స్పందించింది. వేరే శక్తులు హర్మ్యాజ్‌కు చేరినా, రేవులను దిగ్బంధించినా మాడిపోవడం తథ్యం అని హెచ్చరించారు. అయితే యుఎస్ సెంట్రల్ కమాండ్ ( సెంట్‌కామ్) దీనిని పట్టించుకోకుండా తమ తీవ్రస్థాయి చర్యలు సోమవారం ఆరంభమవుతాయని ప్రకటించింది. ఇరాన్ రేవులకు ఏ దేశం నౌకలు రాకుండా చేస్తాం. అక్కడి నుంచి కదలకుండా చేస్తామని , ఈ విషయంలో ఎటువంటి పక్షపాతం ఉండదని వ్యాఖ్యానించారు. అరేబియా గల్ఫ్ , ఒమన్ గల్ఫ్ వెంబడి ఉన్న ఇరాన్ రేవులు, తీర ప్రాంతాల్లో ఎటువంటి నౌకా రవాణా లేకుండా చేసి తీరుతామని ప్రకటించారు. ట్రంప్ అత్యున్నత స్థాయి వ్యూహంలో భాగంగానే అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ కీలక నిర్ణయం అమలుకు దిగినట్లు స్పష్టం అయింది. అంతకు ముందు ట్రంప్ హర్మ్యాజ్ మొత్తం దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అయితే ఇందుకు కొంచెం సడలింపుగా యుఎస్ కమాండ్ వర్గాలు తాము ఇరానేతర రేవుల నుంచి హర్మ్యాజ్ మీదుగా నౌకలు వెళ్లేందుకు ఇంతకు ముందులాగానే వీలు కల్పిస్తామని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణపై కేంద్రం, ఈసీకి సుప్రీం నోటీసులు..



**న్యూఢిల్లీ:** ఎన్నికల నిర్వహణపై కేంద్రం, భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. పోలింగ్ కేంద్రాలలో డూప్లికేట్ ఓటింగ్‌ను అరికట్టేందుకు బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో బిజెపి నాయకుడు, న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈసి, కేంద్రంతోపాటు రాష్ట్రాలకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం సోమవారం నోటీసు జారీ చేసింది. అయితే, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని వారు స్పష్టం చేశారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల గురించి తాను మాట్లాడటం లేదని ఆయన చెప్పడంతో, ఈ అంశంపై విచారించడానికి న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి పార్లమెంటరీ ఎన్నికలు లేదా రాష్ట్ర ఎన్నికలకు కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించవచ్చో లేదో పరిశీలించాల్సిన అవసరం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. కాగా, అస్సాం, కేరళ, పుదుచ్చేరిలలో ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, తమిళనాడులో ఏప్రిల్ 23న ఓటింగ్ నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో ఓటింగ్ జరగనుంది. అన్ని రాష్ట్రాల ఎన్నికల సంఘాలు మే 4న ఫలితాలను ప్రకటిస్తాయి.

## ప్రజా పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది: పిసిసి చీఫ్



**హైదరాబాద్:** రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం(ఏప్రిల్ 13) నిజామాబాద్‌లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. మధ్యవర్తులకు అవకాశం లేకుండా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా పాలనను నిబద్ధతతో కొనసాగిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రజా పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని టిపిసిసి చీఫ్ అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీతో పాటు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపట్టామని తెలిపారు. ఎలాంటి రాజీ లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు.

తెలంగాణ షాన్

# సంపాదకీయం

## ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్పీసీ 60 శాతం, ఎల్ఎన్జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం. భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్పీజీ, 50% ఎల్ఎన్జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హోర్మూజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ. 15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్ఎన్జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది. భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్కు వస్తున్నాయి. మోదీ అధికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్గ్రౌండ్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది. వార్షికంగా మనకు 31 మి.టి ఎల్పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది. మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు. ఉక్రెయిన్–రష్యా, ఇరాన్–అమెరికా మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా సహజ వాయువు సరఫరాపై ప్రభావం పడింది. దిగుమతి చేసుకునే గ్యాస్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దేశీయంగా గ్యాస్ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలంటే వినియోగదారులు కూడా తమ వంతు బాధ్యతగా అనవసర వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. వంట గ్యాస్ పై ఆధారపడటం తగ్గించి, సౌర శక్తి లేదా ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రజలు మళ్లాలని ఆమె కోరారు. పారిశ్రామిక రంగంలో కూడా గ్యాస్ వాడకంలో అత్యాధునిక సాంకేతికతను వాడి వృథాను అరికట్టాలని ఆమె కోరారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి భారంగా మారాయని, ఇలాంటి సమయంలో వినియోగం తగ్గించుకోమనడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు పాటించడం మంచిదేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజా పాలనలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు: దేవరాయంజల్, కార్మిక నగర్, తుంకుంటలో ఎన్సిడి పరీక్షలు


దేవరాయాంజాల్. డాక్టర్ శివకుమార్


కార్మిక నగర్. డాక్టర్ రిషిక


తూముకుంట.డాక్టర్ జోహన్న

**తెలంగాణ షాన్, ఏప్రిల్ 13:**
జవహర్ నగర్ ,?తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “90 రోజుల ప్రజా పాలన” కార్యక్రమంలో భాగంగా, జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ) వైద్య బృందం క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా దేవరాయంజల్, కార్మిక నగర్ మరియు తుంకుంట ప్రాంతాల్లో అంటువ్యాధులు కాని వ్యాధుల (చీజణ) నిర్ధారణ మరియు అవగాహన శిబిరాలను నిర్వహించారు.?కార్మిక నగర్లో డాక్టర్ రిషిక పర్యవేక్షణ?కార్మిక నగర్ ప్రాంతంలో నిర్వహించిన శిబిరానికి డాక్టర్ రిషిక నేతృత్వం వహించారు. ప్రజా పాలన లక్ష్యానికి అనుగుణంగా, సామాన్య ప్రజలకు మరియు కార్మికులకు చేరువగా ఉచిత ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం (గూచీవీ) వరలక్ష్మి, ఆశాస్ జ్యోతి, వెంకటరమణ మరియు లక్ష్మి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరిచి శిబిరానికి ఆహ్వానించారు.?దేవరాయంజల్లో డాక్టర్ శివకుమార్ సేవలు?దేవరాయంజల్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్సిడి క్యాంప్లో డాక్టర్ శివకుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ బిపి (ద్రూ), షుగర్ (ఞఝఎవ్వం) వంటి పరీక్షలు చేసి, నివారణోపాయాలను వివరించారు.?తుంకుంటలో డాక్టర్ జోహన్నా బృందం కృషి ?అదేవిధంగా, తుంకుంట ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ జోహన్నా మరియు వారి సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించారు. తుంకుంట వాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, దీర్ఘకాలిక వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ జోహన్నా వివరించారు.
?ప్రజా పాలన లక్ష్యం -- ఆరోగ్యమే మహాభాగ్యం.?ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, 90 రోజుల ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.?ముందస్తు గుర్తింపు: క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం తప్పించడమే ఈ ఎన్సిడి (చీజణ) శిబిరాల ముఖ్య ఉద్దేశం. ?ఉచిత మందులు,పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను అక్కడికక్కడే ఉచితంగా అందజేశారు.?ప్రభుత్వం నేరుగా తమ వద్దకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల కార్మిక నగర్, దేవరాయంజల్ మరియు తుంకుంట వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## కాప్రా లో గృహప్రవేశానికి బండి సంజయ్


**కాప్రా ఏప్రిల్ 13**
కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపూరి ఎక్స్టెన్షన్ లో జరిగిన బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికిరణ్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి హాజరై, వారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో దీ=ా పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ దీ=ా పార్టీ నాయకులు కాలనీ వాసులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో భారతరత్న జయంతి వేడుకలు



**కాప్రా ఏప్రిల్ 13**
జమ్మిగడ్డ జ్ఞానమాల టీమ్ ఆధ్వర్యంలో నేడు 14-04-2026 (మంగళ వారం) ఉదయం 10.00 గంటలకు బి జే ఆర్ కాలనీ, రోడ్ నంబర్ 10 లోని మహనీయుల విగ్రహాల వద్ద భారత్ రత్న డా. బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా 135వ జయంతి వేడుకలు నిర్వహించాడం జరుగుతుంది కాబట్టి అందరూ రావలసిందిగా విజ్ఞప్తి.జ్ఞానమాల టీమ్

## చట్టాలను ఉల్లంఘిస్తూ....అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

### -సికింద్రాబాద్ జోన్ డీసీపీకి దళిత చైతన్య సంఘం పిర్యాదు


**సికింద్రాబాద్,13 ఏప్రిల్ (తెలంగాణ షాన్):**
చట్టాలను ఉల్లంఘిస్తూ....ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లపై(భవన నిర్మాణదారులపై)కట్టిన చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితమూర్తికి దళిత చైతన్య సంఘం కోరింది. ఈ మేరకు దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ సోమవారం వారి బృందం మధుసూదన్,బాలకృష్ణలతో డీసీపీని కలిసి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అని పెట్టుకుని జిహెచ్ఎంసి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా భవన నిర్మాణాలు చేస్తున్నారని... ఈ నిర్మాణాలు అక్రమం అని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిని బెదిరిస్తున్నారని డీసీపీకి వివరించారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అనే వ్యక్తి ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ కు ఆనుకుని భారీ భవంతిని నిర్మించాడు. జిహెచ్ఎంసి నుండి జీ ప్లస్ టూ అనుమతి తీసుకుని... జిహెచ్ఎంసి చట్టానికి వ్యతిరేకంగా భారీ సెల్లార్ తవ్వారు. అలాగే మూడు అంతస్తులు అక్రమంగా.. అదనంగా నిర్మించాడు. ఈ అక్రమ భవనంపై స్థానికులు పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఆ భవనానికి నోటీసులు ఇచ్చి మూడు సార్లు సీజ్ కూడా చేశారు. అయినా ఆ నిర్మాణదారుడు అదేమీ లెక్క చేయకుండా నిర్మాణాన్ని పూర్తిచేసి ఫంక్షన్ హాల్ నిర్మించాడు. ఈ భవనం అక్రమ నిర్మాణం అని తాను జిహెచ్ఎంసి కమిషనర్ కు, సికింద్రాబాద్ జోన్, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా సదరు నిర్మారుడు ఆ విషయం తెలుసుకుని ఇతరులతో తనకు ఫోన్ చేపించారు. నేను అతనికి లొంగక పోవడంతో చేసేదేమీ లేక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో, సికింద్రాబాద్ జోన్ డిసిపి కి కూడా పిర్యాదు చేశారని ముప్పిడి తెలిపారు. దళిత వర్గానికి చెందిన నేను కార్ లో తిరుగుతుంటే ఓర్వలేక , ఎదుగుదల ఇష్టం లేక తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. పూర్తిగా ఎంక్వయిరీ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిసిపిని కోరారు. వెంటనే స్పందించిన డిసిపి జిహెచ్ఎంసి అధికారుల నుండి భవన నిర్మాణ అనుమతుల నకలు తీసుకుని తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టరిచ్చ కఠిన చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చారని నవీన్ కుమార్ మాదిగ తెలిపారు.

## పరీక్షా ఫలితాల వేళ విషాదం: తక్కువ మార్కులు వచ్చాయని ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**తెలంగాణ షాన్,ఏప్రిల్ 13.**
జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆశించిన స్థాయిలో మార్కులు రాలేదన్న మనస్తాపంతో ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళిపోయిన ఘటన యాప్రాల్లోని జై జవాన్ కాలనీలో చోటుచేసుకుంది. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.?ఘటన వివరాల్లోకి వెళితే..?యాప్రాల్, జై జవాన్ కాలనీకి చెందిన చెల్లా సుబ్బలక్ష్మి కుమారుడు చెల్లా బాలాజీ (17) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇటీవలే విడుదలైన ఫలితాల్లో తనకు 400 కంటే ఎక్కువ మార్కులు వస్తాయని బాలాజీ ఆశించాడు. అయితే, ఫలితాల్లో సుమారు 300 మార్కులు మాత్రమే రావడంతో గత కొన్ని రోజులుగా తీవ్ర నిరుత్సాహానికి గురైనట్లు తల్లి సుబ్బలక్ష్మి తెలిపారు.?ఈ క్రమంలో, ఏప్రిల్ 12 (ఆదివారం) సాయంత్రం 19:00



గంటల సమయంలో బాలాజీ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా, రాత్రి 20:00 గంటల ప్రాంతంలో ఏ.ఎస్. రావు నగర్ బస్ స్టాప్ వద్ద బాలాజీ కనిపించినట్లు పొరుగువారు సమాచారం అందించారు.?కాచిగూడ రైల్వే స్టేషన్లో ఆచూకీ?
?సోమవారం (ఏప్రిల్ 13) ఉదయం 08:00 గంటల సమయంలో బాలాజీ తన తల్లికి 7383680566 అనే నంబర్ నుండి ఫోన్ చేశాడు. ఇంటికి తిరిగి రావాలని తల్లి కోరగా, అతను నిరాకరించి ఫోన్ కట్ చేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు అదే నంబర్కు తిరిగి కాల్ చేయగా.. బాలాజీ ప్రస్తుతం కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద ఉన్నట్లు సమాచారం అందింది.?”తక్కువ మార్కులు వచ్చాయని నా కొడుకు చాలా బాధపడ్డాడు. వాడు ఎక్కడున్నా సురక్షితంగా తిరిగి రావాలి.” అని తల్లి సుబ్బలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.?పోలీసుల దర్యాప్తు?బాధిత తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బాలాజీ కాల్ చేసిన మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా కాచిగూడ పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. రైల్వే పోలీసులకు కూడా సమాచారం అందించినట్లు అధికారులు తెలిపారు.

## జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం


కాప్రా ఏప్రిల్ 13



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోడ్ సేఫ్టీ డే, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ విభాగాలు ఈ క్రింది తెలియజేసిన విధంగా రోడ్ సేఫ్టీ చర్యలు తీసుకోవాలి 1. ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి 2. పోలీసు విభాగం వారి సౌజన్యంతో వాహనదారులకు పాదుచారులకు ఇబ్బంది కలగకుండా అవగాహన కార్యక్రమాలు చేయాలి. ఇంజనీరింగ్ విభాగం రోడ్డుపై గుంతలు పూడ్చాలి సానిటేషన్ విభాగం రోడ్డు పక్కన మట్టి చెత్త చెదారము రాళ్లు ఇసుక లేకుండా చూడాలి 3. ఎలక్ట్రికల్ విభాగం వారు విద్యుత్ దీపాల ఏర్పాటు రిపేర్లు చేయాలి. ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచ వేయాలి. విద్యుత్ తీగలు రోడ్లపై వేలాడకుండా చూడాలి4. విద్యార్థినీ విద్యార్థులచే మానవహారం కార్యక్రమాన్ని చేయాలి 5. హైదరాబాద్ మెట్రో వాటర్ పోస్తారు రోడ్లపై డ్రైనేజీలు పొంగకుండా మ్యాన్ హోల్ కవర్ల ఏర్పాటు చేయాలి ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆదేశాల మేరకు కుషాయిగూడ ప్రగతి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీ మరియు మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి మరియు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు

# జవహర్ నగర్ అగ్నిప్రమాద బాధితులకు ఏనుగు సుదర్శన్ రెడ్డి పరామర్శ: ఆదుకుంటామని హామీ





తెలంగాణ షాన్, ఏప్రిల్ 13:
జవహర్ నగర్ సర్కిల్ పరిధిలోని బి.జే.ఆర్ నగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదం ఒక నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా రాధ (38) అనే మహిళ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, భరోసా కల్పించారు.?సర్వస్వం కోల్పోయిన కుటుంబం
?బాధిత మహిళ రాధ భర్త 12 ఏళ్ల క్రితమే మరణించారు. అప్పటి నుండి ఆమె ఇళ్లలో పనులు చేస్తూ కష్టపడి తన పిల్లలను పోషించుకుంటోంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న నగదు, నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. కట్టుబట్టలతో మిగిలిన ఆ కుటుంబం ప్రస్తుతం నిరాశ్రయులై దిక్కుతోచని స్థితిలో ఉంది.
?సుదర్శన్ రెడ్డి పరామర్శ -- భరోసా
?ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి, బాధితురాలు రాధను కలిసి ధైర్యం చెప్పారు. ఒక నిరుపేద కుటుంబానికి ఇలాంటి కష్టం రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.?"కష్టాల్లో ఉన్న రాధ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దాతలు, స్థానికులు మానవత్వంతో ముందుకు వచ్చి ఈ కుటుంబానికి చేయూతనివ్వాలి." - ఏనుగు సుదర్శన్ రెడ్డి
?పాల్గొన్న నేతలు
?ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పనుగంటి బాబు, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అతిథి పక్షులకు స్వర్గధామం

**వరంగల్, ఏప్రిల్ 13 :** అనేక సంవత్సరాలుగా వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చే విదేశీ అతిథి పక్షులకు స్వర్గధామంగా మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి నిలుస్తోంది. ప్రకృతి అందాలతో నిండిన ఈ గ్రామంలోని చెరువులు, చెట్లు వలస పక్షులను అక్కున చేర్చుకుని, ఆశ్రయం ఇచ్చి.. పురుడుపోస్తున్నాయి. అతిథి పక్షులపై మమకారం.. మానవత్వం కురిపిస్తూ.. కరుణిస్తూ.. సంరక్షణ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తూ.. ఈ ప్రాంతాన్ని విదేశీ పక్షుల పుట్టినిల్లుగా ఏళ్ల తరబడి నిలబెడుతున్న గ్రామస్తులు ఎంతో స్ఫూర్తినిస్తున్నారు. పక్షుల తల్లిప్రేమను, పిల్లల కేరింతలను, మురిపాలను చూసి సందర్శకులు ఆహ్లాదంతో మంత్రముగ్ధులవుతున్నారు. సైబీరియా వంటి చల్లని ప్రాంతాల నుంచి పక్షులు, ముఖ్యంగా కొంగలు (పెయింటర్ స్టోర్క్) మేచరాజుపల్లికి తరలివచ్చి, నివాసం ఏర్పరచుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో వేలసంఖ్యలో సైబీరియన్ కొంగలు, ఇతర వలస పక్షులు చేరుకుంటాయి. చల్లని దేశాల్లో ఉ ష్ణోగ్రతలు పడిపోవడంతో వేడి ప్రాంతాల కోసం ఈ పక్షులు వేల కిలోమీటర్ల దూరం ప్రయా ణించి ఇక్కడకు ప్రతి ఏటా క్రమం తప్పకుం డా వస్తాయి. డిసెంబర్ నుంచి జూలై వరకు గ్రామంలోని చెట్లపై గూళు కట్టి గుడ్లు పెట్టి సంతానోత్ప త్తి చేసి, పిల్లలు పెద్దయ్యాక తిరిగి జూలై నెలలో పిల్లలతో కలిసి తమ స్వదేశాలకు వెళ్లిపోతాయి. వీటి ప్రధా న ఆహారం చెరువులోని చేపపిల్లలు. చేప పిల్లలను వేటాడి చెట్లపై నిలువ పెట్టుకోవడం మరో ప్రత్యేకతగా నిలుస్తోంది. మేచరాజుపల్లి చెరువు పరిసర ప్రాంతా ల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో పక్షుల కిలకిలారావాలు వినిపిస్తూ సందర్శకులను ఆకట్టుకుంటాయి. గుంపులుగా ఎగిరే పక్షు లు ఆకాశంలో అద్భుత దృశ్యాన్ని సృష్టిస్తా యి. ఈ కాలంలో చెట్లపై కనిపించే వందలాది విదేశీ అతిథి పక్షులను చూసేందుకు సమీప ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తుంటారు. గ్రామస్థులు ఈ పక్షులను తమ అతిథులుగా భావించి, సంరక్షణ చర్యలు చేపడుతు న్నారు. ప్రతి ఏడాదీ వచ్చే విదేశీ అతిథి పక్షు ల రాక కోసం నిరీక్షించడం, చెట్లను నరకకుండా కాపాడటం, పక్షులకు ఇబ్బంది కలి గించకుండా జాగ్రత్తలు



తీసుకుంటున్నారు. ఇలా అతిథి పక్షులపై మమకారం.. మానవత్వం కురిపిస్తూ.. కరుణిస్తూ.. సంరక్షణ బాధ్యతలను తు.చ తప్పకుండా నిర్వర్తిస్తూ.. ఈ ప్రాంతాన్ని విదేశీ పక్షుల ఆవాసంగా ఏళ్ల తరబడి నిలబెట్టుతున్నారు. ఒక్కో పక్షి మూడు నుంచి నాలుగు గుడ్లు పెట్టి, 30 నుంచి 45 రోజుల పాటు పొదుగుతుంటాయి. జన్మించిన తమ పిల్లలకు ఇక్కడే ఎగరడం, మేత మేయడం, ఆహారాన్ని సంపాదించడం తదితర నైపుణ్యాలను తల్లి పక్షులు నేర్పిస్తుంటాయి. ఈ ప్రకృతి విన్యాసాలను, తల్లిప్రేమను, పిల్లపక్షుల కేరింతల ను, మురిపాలను చూసి సందర్శకులు ఆహ్లాదంతో మంత్రముగ్ధులవుతుంటారు. ప్రకృతి అందాలు, విదేశీ వలస పక్షుల సందడి కారణంగా మేచరాజుపల్లి పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే పక్షి ప్రేమికులకు, ప్రకృతి సందర్శకులకు ఆకర్షణీయ ప్రాంతంగా అభివృద్ధి చెం దుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పక్షుల సంరక్షణకు చెరువు అభివృ ద్ధి, చెట్ల సంరక్షణ, పర్యాటక సదుపాయాల కల్పన వంటి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు పర్యాటకాభివృద్ధి జరిగితే మేచరాజుపల్లి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉంది. వేల కిలోమీటర్ల ప్రయా ణం చేసి వచ్చే అతిథి పక్షులతో మేచరాజుపల్లి ప్రకృతి సోయగంగా మారుతూ నిజమై న పక్షుల స్వర్గధామంగా నిలుస్తోంది.

# అన్నదానం మిన్న.. 'రైతు బిడ్డ'గా సేవ చేయడం గర్వకారణం: ఇంద్రపాల భవాని

### -నిరంతరాయంగా 19వ విడతకు చేరుకున్న రైతు-అన్నదాన కార్యక్రమం
### -సహకరించిన బీజేపీ నేత విలాసాగరం సుదర్శన్ కు ధన్యవాదాలు తెలిపిన ఇంద్రపాల భవాని
### -త్వరలో లబ్ధిదారుల సంఖ్యను 150కి పెంచుతామని వెల్లడి
### -పేద రైతులకు, సామాన్యులకు అండగా నిలుస్తున్న తెలంగాణ రైతు పరిరక్షణ సమితి

తెలంగాణ షాన్, ఏప్రిల్ 13.
మేడ్చల్, జిల్లా ,"లోకంలో ఎన్ని దానాలు ఉన్నా, ఆకలి తీర్చే అన్నదానమే అన్నిటికంటే గొప్పదని, అటువంటి సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి (౧ాూ) అధ్యక్షురాలు



ఇంద్రపాల భవాని అన్నారు.?సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సంస్థ ఆధ్వర్యంలో 19వ విడత రైతు-అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు కీలక అంశాలను పంచుకున్నారు.?నిరంతర సేవ: ఇప్పటికే 18 విడతలుగా విజయవంతంగా అన్నదానాన్ని పూర్తి చేశామని, నేడు 19వ విడతను దిగ్విజయంగా నిర్వహించామని ఆమె తెలిపారు.?దాతలకు కృతజ్ఞతలు, ఈ విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విలాసాగరం సుదర్శన్ కు సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
?లక్ష్యం: ప్రస్తుతం సుమారు 100 మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఈ సంఖ్యను 150కి పెంచేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.?దాతలకు పిలుపు: మానవతా దృక్పథంతో సాగుతున్న ఈ



సేవా కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందించాలని ఆమె కోరారు.?"ఒక రైతు బిడ్డగా ఆకలి విలువ నాకు తెలుసు, అందుకే ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగిస్తున్నాం." - ఇంద్రపాల భవాని ?ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఇంద్రపాల సత్యనారాయణ, దావత్ అరుణ్ కుమార్, అంబాల మల్లేష్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# రేవంత్ జీడీపీ ఫార్ములా వర్కౌటవుతుందా



**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు భారత రాజకీయాల్లో ఒక సెన్సిటివ్ వార్ జోన్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం జనగణన తర్వాత 50 శాతం సీట్ల పెంపు ఫార్ములాతో వడివడిగా అడుగులు వేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ధ్వజమెత్తుతున్నారు. కేవలం సీట్ల పెంపు అనేది అంకెల గారడీ మాత్రమేనని, ఇది దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న అభ్యంతరాలు, ఆయన ప్రతిపాదిస్తున్న జీడీపీ ఫార్ములా ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కేంద్రం ఆలోచిస్తున్న 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదనను రేవంత్ రెడ్డి పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. అందరికీ సమానంగా సీట్లు పెంచినప్పటికీ, అంతిమంగా ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యమే కొనసాగుతుందని ఆయన విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాదిలోని కేవలం నాలుగు రాష్ట్రాల ఎంపీ సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వస్తే, అది సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు జనాభా నియంత్రణ పాటించాయి. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అద్భుత ప్రగతి సాధించాయి. ఇప్పుడు కేవలం జనాభా తక్కువగా ఉన్నారనే కారణంతో పార్లమెంట్‌లో మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం అంటే.. క్రమశిక్షణతో ఉన్నందుకు మాకు ఇస్తున్న శిక్షా? అని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ సంక్లిష్ట సమస్యకు రేవంత్ రెడ్డి ఒక వినూత్నమైన, హేతుబద్ధమైన పరిష్కారాన్ని ప్రతిపాదించారు. నియోజకవర్గాల కేటాయింపు కేవలం జనాభా మీద, లేదా నిర్దిష్టంగా 50శాతం అని కాకుండా, ఆయా రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న సహకారం ఆధారంగా ఉండాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దేశానికి అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు నిర్ణయాధికారంలోనూ అంతే ప్రాధాన్యత ఉండాలని కోరుతున్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల రాజకీయ బలాన్ని తగ్గించడం వల్ల భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య అసమానతలు పెరుగుతాయని రేవంత్ రెడ్డి హెచ్చరిస్తున్నారు. జనాభాను నియంత్రించి, ఆర్థికంగా ఎదిగిన రాష్ట్రాలను గౌరవించాలంటే జీడీపీని ఒక ప్రామాణికంగా తీసుకోవడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, మొండిగా ముందుకు వెళ్తే తీవ్ర పరిణామాలు ఉ ంటాయని రేవంత్ రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ అంశం మాత్రమే కాదని, కోట్ల మంది దక్షిణాది ప్రజల ఆత్మగౌరవ సమస్య అని ఆయన పేర్కొన్నారు. కేంద్రం గనుక దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, ఏకపక్షంగా పునర్విభజన చేపడితే భారీ ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. పార్లమెంట్ లోపల, బయట మా నిరసన గళం వినిపిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన రాబోయే కాలంలో దేశ సమగ్రతను ప్రభావితం చేసే అంశంగా కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న ప్రశ్నలు కేవలం తెలంగాణ కోణంలోనే కాకుండా, మొత్తం దక్షిణాది ప్రయోజనాల దృష్ట్యా అత్యంత కీలకమైనవి. 50శాతం ప్రాతిపదికన జరిగే విభజన ఉత్తరాది-దక్షిణాది మధ్య అగాధాన్ని పెంచే ప్రమాదం ఉంది. మరి కేంద్రం రేవంత్ రెడ్డి సూచిస్తున్న జీడీపీ ఫార్ములాను పరిగణనలోకి తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

### -గుంతలు పూడ్చిన జవహర్ నగర్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది





తెలంగాణ షాన్, ఏప్రిల్ 13.
?జవహర్ నగర్, సర్కిల్ లోప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా జవహర్ నగర్ పోలీస్ మరియు జీహెచ్ఎంసీ (+నవీజ) సంయుక్త ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' (ూతీతీఱజవ ూశ్రీఱజవ) 4వ విడత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నాపురం సమీపంలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను అధికారులు స్వయంగా పూడ్చివేశారు.?ప్రజలతో ప్రతిజ్ఞ,రహదారి మరమ్మతులతో పాటు, వాహనదారులకు మరియు స్థానిక ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలను నడపాలని, నిబంధనలు ఉల్లంఘించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులతో ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సేవా కార్యక్రమంలో జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదులు, అడ్మిన్ ఎస్సై రాము నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వారితో పాటు జీహెచ్ఎంసీ సిబ్బంది సందీప్, నవీన్ గౌడ్, మరియు కాలనీ వాసులు బిరు ఏక స్వామి, సరిత, సుప్రియ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. పోలీసుల ఈ చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

# మళ్లీ టీఆర్ఎస్సే...

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్ రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. గత ఎన్నికల ఓటమి తర్వాత పార్టీని మళ్లీ గాడిలో పెట్టేందుకు ఆయన సిద్ధం చేసిన కార్యాచరణను ఈ సందర్భంగా బయటపెట్టారు. బీఆర్ఎస్ పార్టీ పేరు మార్పు గురించి కేటీఆర్ అత్యంత కీలకమైన వ్యాఖ్యలు చేశారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చడం వల్ల పార్టీకి నష్టం చేకూరిందని ఆయన అంగీకరించారు. ప్రజల్లో బలంగా నాటుకుపోయిన తెలంగాణ సెంటిమెంట్ పార్టీ పేరు మారడంతో కొంత పలచబడిందని భావిస్తున్న ఆయన, పార్టీని తిరిగి 'టీఆర్ఎస్'గానే మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇది కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా భావిస్తున్నామన్నారు. పదేళ్ల పాలనలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య దూరం పెరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని, అప్పుడు తాను ఏ నియోజకవర్గం నుంచైనా పోటీ చేసేందుకు సిద్ధమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని కేటీఆర్ తేల్చి చెప్పారు. ముఖ్యంగా బీజేపీతో పొత్తు ఉంటుందనే ప్రచారాన్ని ఆయన ఖచ్చితంగా కొట్టిపారేశారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతారనేది ఒక భ్రమ అని వ్యాఖ్యానిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు. స్వయంశక్తితోనే మళ్లీ అధికారంలోకి వస్తామని, ప్రజాక్షేత్రంలోనే తమ బలాన్ని నిరూపించుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు. కవిత కామెంట్స్ నేపథ్యంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి..గత ప్రభుత్వ హయాంలో కొన్ని చిన్నపాటి లోపాలు జరిగాయని కేటీఆర్ ఈ సందర్భంగా అంగీకరించారు. ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెరగడం వల్లనే ఆశించిన ఫలితాలు రాలేదని, ఆ పొరపాట్లపై ఇప్పటికే లోతైన అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ లోపాలను సరిదిద్దుకుని మళ్లీ ప్రజల్లోకి వెళ్తామని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. ఇక డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 179కి, పార్లమెంట్ స్థానాలు 28కి పెరుగుతాయని ఆయన తెలిపారు. రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో నలుగురు ముఖ్యమంత్రులు మాత్రమే తమ పాలనతో చెరగని ముద్ర వేశారని కేటీఆర్ అభివర్ణించారు. ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు నాయుడుతో పాటు కేసీఆర్ పేరు కూడా చరిత్రలో నిలిచిపోతుందని ఆయన ప్రశంసించారు.

# అక్రమ భవన నిర్మాణాలపై హెచ్ఆర్సిలో ఫిర్యాదు

సికింద్రాబాద్,13 ఏప్రిల్ (తెలంగాణ షాన్))
అక్రమ భవన నిర్మాణాలపై దళిత చైతన్య సంఘం హెచ్ ఆర్ సిలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నవీన్ కుమార్ మాదిగ సోమవారం వారి బృందంతో కలిసి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. సికింద్రాబాద్ జోన్లో జిహెచ్ఎంసి అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేస్తే తనను గుర్తు తెలియని వ్యక్తులు పోన్ చేసి బెదిరిస్తున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకొనే విధంగా అధికారులను ఆదేశించాలని హెచ్ఆర్సిని ఈ సందర్భంగా కోరారు.



# డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా తెలంగాణ

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** తెలంగాణ ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 35 అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కేంద్రాలను ప్రారంభించింది. గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక ఎస్ఐసీయూ, కౌన్సెలింగ్ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. ౧ఉ ంఔః అందించే అత్యాధునిక కిట్‌ల ద్వారా 12 రకాల డ్రగ్స్‌ను నిమిషాల్లోనే గుర్తిస్తున్నారు. బాధితులకు 6 వారాల పాటు పునరావాసం కల్పిస్తూ.. చట్టపరమైన నిబంధనల ప్రకారం చికిత్స అందించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే నార్కోటిక్ విభాగంతో పాటు ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి మత్తుపై ఉత్తుపాదం మోపుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ.. గంజాయి, కొకైన్ ఇతర డ్రగ్స్ ముఠాలను కట్టడి చేస్తున్నారు. ఇటీవల కాలంలో చాలా చోట్ల దాడులు నిర్వహించి పలువుర్ని అరెస్టు చేశారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం ఒక సామాజిక విపత్తుగా మారుతున్న తరుణంలో.. తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా 35 రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు.. అన్ని జిల్లాల్లోనూ ఏకకాలంలో వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సహకారంతో ఈ కేంద్రాల్లో మల్టీ-డ్రగ్ టెస్ట్ కిట్‌లను సరఫరా చేశారు. ఈ కిట్‌ల ద్వారా గంజాయి, ఓపియాయిడ్స్, కొకైన్, యాంఫెటమైన్స్ వంటి దాదాపు 12 రకాల మాదకద్రవ్యాలను మూత్ర పరీక్ష ద్వారా కేవలం నిమిషాల్లోనే గుర్తించవచ్చు. గాంధీ ఆసుపత్రి సైకియాట్రీ హెచ్‌వోడీ డాక్టర్ కె. అనుపమ తెలిపిన వివరాల ప్రకారం.. కిట్‌లో ఎరుపు గీత కనిపించకపోతే సదరు వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారిస్తారు. అయితే ఇవి కేవలం ప్రాథమిక పరీక్షలు మాత్రమే. అవసరమైతే మరిన్ని లోతైన క్లినికల్



పరీక్షలు నిర్వహిస్తారు. గత రెండు రోజుల్లో 90 మందికి పరీక్షలు చేయగా.. సుమారు 40 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. తీవ్రమైన వ్యసనానికి గురైన వారు లేదా మత్తు పదార్థాలు అందక శారీరకంగా ఇబ్బంది పడే వారి కోసం సబ్‌స్టెన్స్ ఇంటాక్సికేషన్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఐసీయూ తరహాలోనే పనిచేస్తుంది. డ్రగ్స్ మానేయడం వల్ల వచ్చే ఫిట్స్, స్పృహ కోల్పోవడం వంటి పరిస్థితుల్లో రోగులను ఇక్కడ చేర్చుకుని నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందిస్తారు. పోలీసులు తీసుకొచ్చే నిందితుల విషయంలో ప్రభుత్వం పక్కాగా నిబంధనలు అమలు చేస్తోంది. నిందితులను పరీక్షల కోసం ఫారమ్ ంతో తీసుకొస్తారు. ఫలితాలను ఫారమ్ ఃలో నమోదు చేస్తారు. నిందితుడు చికిత్సకు అంగీకరిస్తే ఫారమ్ అ ద్వారా అడ్మిషన్ ప్రక్రియ చేపడతారు. చికిత్స తర్వాత రోగులను డ్రగ్ అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్స్‌కు పంపిస్తారు. ఇక్కడ ఆరు వారాల పాటు నిపుణుల పర్యవేక్షణలో కౌన్సెలింగ్, ఫ్యామిలీ థెరపీ, నార్కోటిక్స్ అనానిమస్ వంటి గ్రూప్ సెషన్లు నిర్వహిస్తారు. వ్యసనం అనేది ఒక వ్యాధి అని దానిని చికిత్స ద్వారా నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది యువత తిరిగి సాధారణ జీవితం గడిపే అవకాశం కలుగుతుందని అంటున్నారు.

# ఇప్పపువ్వు లడ్డూకు పెరిగిన ప్రాధాన్యత

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** ఇప్ప పువ్వు లడ్డు అత్యంత బలవర్ధకమైన, సాంప్రదాయ ఆరోగ్యకరమైన స్వీట్. ఈ లడ్డూలో సహజ సిద్ధమైన తీపితోపాటు ఇనుము(ఐరన్), ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. గర్భిణులకు, రక్తహీనత ఉన్న వారికి ఇది చాలా ప్రయోజనకరం. ఈ లడ్డూలో ఔషధగుణాలు కూడా పుష్కలంగా ఉ ంటంతోపాటు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ ఈ లడ్డు తినడం వల్ల 45 రోజుల్లో శరీరంలో రక్తశాతం పెరుగుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. అంతేకాదు రక్తహీనత, నీరసం, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని సూచిస్తున్నారు. దీంతో ఆదివాసీ గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఇప్ప పువ్వుల లడ్డూలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోని అడవి ప్రాంతంలో వేసవిలో 45 రోజులపాటు మాత్రమే దొరికే ఇప్పపువ్వులను ఆదివాసి, గిరిజనుల ద్వారా సేకరించి, లడ్డూలు తయారీ సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నారు. ఎండిన ఇప్ప పూలు, బెల్లం, వేరుశెనగ, నువ్వులు, నెయ్యి, డ్రై ఫ్రూట్స్‌తో పాటు సువాసన కోసం యాలాకులను కలిపి, మిశ్రమంగా చేసి ఇప్పపూల లడ్డూలను తయారు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించిన తర్వాత, ఈ లడ్డూలకు ప్రాచుర్యం విపరీతంగా పెరిగింది. ఇది కేవలం తీపి పదార్థం మాత్రమే కాదు, ఒక ఆరోగ్యకరమైన 'సూపర్ ఫుడ్'గా, శరీరానికి తక్షణమే శక్తినిచ్చే సంప్రదాయకమైన, ఆరోగ్యకరమైన స్వీట్‌గా, మెండుగా ఔషధ గుణాలున్న లడ్డూగా ప్రసిద్ధి చెందుతోంది. ఈ లడ్డూలను ఆదిలాబాద్ జిల్లాలో విక్రయించడంతోపాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని శిల్పారా మంలో ఇందిరా శక్తి భవన్‌లో అమ్ముతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 124 ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కోసం ఇప్పపు లడ్డూలను సరఫరా చేస్తున్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు ప్రతివారం 39 క్వింటాళ్ల ఇప్పపూల లడ్డూలను సరఫరా చేస్తున్నట్లు అధ్యక్షురాలు కుంర్రా బాగుబాయి తెలిపారు. 17 మందిఆదివాసి గిరిజన మహిళలు ఇప్ప లడ్డూలను తయారు చేస్తూ.. ఉపాధి పొందుతున్నారు. అంతేకాదు మంచి పోషకాలు గల ఇప్పపూల లడ్డూలను తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యానికి దోహోదపడుతున్నారు. ఆదివాసి గిరిజనులు వేసవికాలంలో తెల్లవారకముందు అడవికి వెళ్లి సేకరిస్తున్న ఇప్పపువ్వు ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుంది. గిరిజన మహిళలు తయారు చేసే ఇప్పపువ్వు లడ్డూలను తింటే శరీరానికి ఎంతో తక్షణ శక్తి లభిస్తుంది. అంతేకాదు ఇప్ప పువ్వును నేరుగా తింటే బీపీ, షుగర్ వ్యాధులను అరికట్టడంతో పాటు రక్తనాళాలను



కూడా శుభ్రం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గిరిజనులు తమ దేవతలకు నైవేద్యంగా విప్పపర్క నూనెలతో గారెలను చేసి, దేవతలకు సమర్పిస్తారు. అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన, ప్రస్తుత పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఇప్పపువ్వుతో ప్రజలకు ఆరోగ్యంగా ఎంతో మేలు జరుగుతుందని గుర్తించారు. ఇప్పపూలు తినడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని సంకల్పించారు. ఇప్పపువ్వు లడ్డూలను తయారుచేసి ప్రజలకు అందిస్తే కొంతమేరకు ఆరోగ్యం మెరుగుపడుతుందని భావించి, ఇందుకు ఆదివాసి గిరిజన మహిళలను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన మహిళలకు ఇప్ప పూలతో లడ్డూలు తయారీపై శిక్షణ ఇప్పించారు. లడ్డూల తయారీకి ఇప్ప పూలను సేకరించేందుకు, ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేసుకునేందుకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించారు. దీంతో ఇప్ప పూల లడ్డూలను తయారీ చేస్తూ విక్రయిస్తున్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఇప్ప పూల చెట్లు తగ్గిపోతున్నాయని కొంతమంది గిరిజనులు దివ్య దేవరాజన్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో హరితహారం నర్సరీలో ఇప్ప పూల మొక్కలను పెంచాలని సూచనలు చేశారు. నర్సరీలో పెంచిన మొక్కలను చేనులో నాటే విధంగా మొక్కల సరఫరాను నాగోబా ఆలయంలో పంపిణీ చేయించారు. కలెక్టర్‌గా పంపిణీ చేసిన మొక్కలను గిరిజనులు చేను గట్లపై నాటుకున్నారు. అవి పెరుగుతున్నాయి..12 మంది స భ్యులతో ఏర్పడిన సంఘం ద్వారా 17 మందికి ఉపాధి కల్పిస్తున్నామని బాగుబాయి తెలిపింది. ప్రతి మహి ళకు నెలకు రూ. 15 వేలు చెల్లిస్తున్నామన్నారు. ఉట్నూర్‌లో తయారుచేసిన ఇప్ప పూల లడ్డూలను రాష్ట్ర రాజధానిలోని శిల్పారామంలోని ఇందిరా శక్తి భవన్‌లోని 41 గదిలో విక్రయి స్తున్నా మని తెలిపారు. ఇక్కడ తయారుచేసిన లడ్డూలను ప్రతిరోజూ పంపించి విక్రయిస్తున్నామని ఆమె తెలిపింది. గ్రామాల్లో రూ. 100 చొప్పున కేజీ ఇప్పపువ్వును ప్రస్తుతం సేకరిస్తున్నామని ఆమె తెలిపారు.

# నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో రానున్న ఏడు రోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, నల్గొండ, సూర్యాపేటతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉ ండాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోనూ 42 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఉండనుందని చెబుతున్నారు. మధ్యాహ్నం సమయంలో ప్రయాణాలు తగ్గించుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉ ష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. ఈ జాగ్రత్తలు తీసుకోండి.. తీవ్రమైన ఎండల దృష్ట్యా తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు. బయటకు వెళితే.. గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలి. దాహం లేకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగుతూ ఉండాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి లిక్విడ్ పదార్థాలు శరీరంలో డీహైడ్రేషన్ రాకుండా కాపాడతాయి. లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం వల్ల శరీరానికి గాలి తగిలి వేడి తగ్గుతుంది. నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక ప్రోటీన్ ఉండే ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తుంది, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఎండల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అస్వస్థతగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# ఎల్పీజీ కష్టాలకు చెక్...



**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఎల్పీజీ సరఫరాలో తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పైపుల ద్వారా సహజ వాయువు పంపిణీని ప్రభుత్వం వేగవంతం చేసింది. గోదావరి బేసిన్ నుంచి పూడూరు ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను తీసుకుని ఇళ్లకు సరఫరా చేసేందుకు భాగ్యనగర్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు సిద్ధమవుతున్నాయి. పైప్‌లైన్ల నిర్మాణానికి 24 గంటల్లోనే వాట్సప్ ద్వారా అనుమతులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ప్రస్తుతం గ్యాస్ కొరత ఏర్పడింది. బుక్ చేసిన నెల రోజులకు కూడా సిలిండర్ దొరకని పరిస్థితి. గ్యాస్ కోసం ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇంధన భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఎల్పీజీ సరఫరాకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు.. పైపుల ద్వారా సహజ వాయువును నేరుగా ఇళ్లకు సరఫరా చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్‌లో ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుకు మూలం గోదావరి బేసిన్. కాకినాడ నుంచి ముంబై మీదుగా అహ్మదాబాద్ వరకు సాగే ప్రధాన గ్యాస్ పైప్‌లైన్ మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామం మీదుగా వెళ్తోంది. ఇక్కడ ఉన్న ఎల్పీజీ నిల్వ ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను సేకరించి అక్కడి నుంచి భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ లిమిటెడ్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు పంపిణీ చేయనున్నాయి. దీనివల్ల సిలిండర్ల బుకింగ్, డెలివరీ కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడానికి రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు సి. నారాయణరెడ్డి, మనుచౌదరిలు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. పైప్‌లైన్ల నిర్మాణానికి రోడ్లు తవ్వాల్సి ఉ ంటుంది. దీని కోసం దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే అనుమతులు ఇచ్చేలా ప్రత్యేక కమిటీని నియమించారు. అనుమతుల ప్రక్రియను సులభతరం చేస్తూ ఒక ప్రత్యేక వాట్సప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఏజెన్సీలు తమ దరఖాస్తులను ఇందులోనే పంపవచ్చు. మొదటి విడతలో భాగంగా సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని తొమ్మిది మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పీఎన్జీ వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా.. సురక్షితంగా నిరంతరాయంగా అందుబాటులో ఉంటుంది. గృహ వినియోగదారులతో పాటు అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, రెస్టారెంట్లకు కూడా ఈ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ పైప్‌లైన్ నెట్‌వర్క్ పూర్తయితే.. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఇంధన వినియోగం సరికొత్త పుంతలు తొక్కనుంది.

# మహిళా బిల్లుకు కౌంట్ డౌన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 :** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. ఈ చట్ట సవరణ బిల్లును కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. "నారీ శక్తి వందన్ అధినియం పేరుతో మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణలపై చర్చించేందుకు వీలుగా ఈ నెల 16 నుంచి 18 వరకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు కూడా నడుం బిగించింది. దీంతో బడ్జెట్ సమావేశాల కాలాన్ని కూడా పొడిగించింది. దీనిని బట్టి చూస్తే ఈ బిల్లు విషయంలో ఎన్డీయే ప్రభుత్వం గట్టి పట్టుదలతో వుందని అర్థమైపోతుంది. ఇక? ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత కీలక అడుగు వేశారు. 'మహిళా రిజర్వేషన్ల చట్టం' అమలులో మద్దతును కోరుతూ ప్రధాని మోదీ లోక్ సభ, రాజ్యసభలోని అన్ని పార్టీల సభా నాయకులకు లేఖ రాశారు. ఏప్రిల్ 16 నుంచి నారీశక్తి వందన్ అధినియం" కి సంబంధించిన చారిత్రాత్మకమైన చర్చ పార్లమెంట్ లో జరగనుంది. ఈ ప్రత్యేక సమావేశం ద్వారా మన దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఓ సువర్ణావకాశం. అందరినీ కలుపుకుంటూ, సమిష్టిగా ముందుకు సాగాలన్న మన సంకల్పాన్ని పునరుద్ఘాటించే సందర్భం కూడా ఇదే. ఈ స్ఫూర్తి, ఉ ద్దేశంతోనే నేను మీకు లేఖ రాస్తున్నాను. ఈ చట్టం ఉద్దేశం, స్ఫూర్తి ఈ రెండింటిని పరిగణనలోకి తీసుకొని, ఈ బిల్లు సంపూర్ణంగా అమలులోకి రావాల్సిన సమయం ఆసన్నమైంది" అంటూ మోదీ ఆ లేఖలో వివరించారు. అంతేకాకం?డా 2029 లోకసభ ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు కావడం అత్యంత అవసరమని ప్రధాని నొక్కి చెప్పారు. విస్తృతమైన సంప్రదింపుల తర్వాత, దేశ వ్యాప్తంగా నారీశక్తి వందన్ అధినియం అమలు చేయడానికి తగిన సమయం ఆసన్నమైందని తాము ఓ నిర్ణయానికి వచ్చామని ప్రధాని ఆ లేఖలో పేర్కొన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికలు మరియు శాసనసభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్ల అమలుతోనే నిర్వహించడం అత్యంత ఆవశ్యకమని వివరించారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య సంస్థలకుకొత్త శక్తిని అందిస్తుందని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందన్నారు. తాము చేస్తున్న ఈ ప్రయత్నం పక్షపాత రాజకీయాలకు అతీతమైందని, ఓ ముందడుగు అని ప్రధాని అభివర్ణించారు. మహిళల కలలను సాకారం చే? దిశగా ఓ ప్రయత్నమని అభివర్ణించారు. ఉభయ సభల పార్లమెంట్ సభ్యులు ఈ ప్రతిపాదనకు, బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని ప్రధాని అన్ని పక్షాలను కోరారు. ఈ సవరణను ఆమోదించడానికి మనమందరం ఏకతాటిపైకి రావాలనే ఉద్దేశంతో నేను ఈ లేఖను రాస్తున్నానని, ఈ విషయంపై పార్లమెంటులో అనేకమంది పార్లమెంటు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తే ఎంతో బాగుంటుంది మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకో లేదా ఏ ఒక్క వ్యక్తికో సంబంధించింది కాదని, వీటన్నింటికీ అతీతమైన సందర్భం అని మోదీ అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల, అలాగే మన భవిష్యత్ తరాల పట్ల బాధ్యతను చాటిచెప్పాల్సిన సమయం ఇది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలనే ఆకాంక్షను అన్ని రాజకీయ పార్టీలూ ఎంతో కాలంగా వ్యక్తం చేస్తున్నందున, ఆ ఆశయాన్ని సాకారం చేయడానికి ఇదే సరైన సమయం," అని ప్రధాని వివరించారు. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెంచడానికి రూపొందించినదే ఈ 'మహిళా రిజర్వేషన్ బిల్లు'. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం లోక్‌సభలో 542 సీట్లకు గాను.. 78 మంది మహిళా ఎంపీలుంటే.. రాజ్యసభలో 224 సీట్లలో 24 మంది మహిళలున్నారు. ఉభయసభల్లో మొత్తం 102 మంది మహిళా ఎంపీలున్నారు. ఈ లెక్కన చూస్తే.. పార్లమెంట్‌లో 13.3 శాతం మాత్రమే మహిళలున్నారు. ఈ సంఖ్యను 33 శాతానికి పెంచాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించారు. ఈ ఆలోచనకు దాదాపు 27 ఏళ్ల క్రితమే అంకురార్పణ జరిగింది. 1996లో హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఆపై 2014లో లోక్‌సభ రద్దు కావడంతో మరోసారి బిల్లు అడుగున పడిపోయింది. మరలా తొమ్మిదేళ్ల అనంతరం తాజాగా మరోసారి ఈ బిల్లు తెరమీదకొచ్చింది.

# హస్తినకు చేరిన గ్రానైట్ కథ

**ఖమ్మం, ఏప్రిల్ 13 :** గ్రానైట్‌కు ఖమ్మం తర్వాత తెలంగాణలో కరీంనగర్‌కు మంచి గుర్తింపు ఉంది. ఇక్కడి గ్రానైట్‌ను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీంతో ఈ వ్యాపారంగా విస్తరించింది. కరీంనగర్ గ్రానైట్‌కు మంచి డిమాండ్ ఉండడంతో చాలా మంది వ్యాపారులు ఈరంగంలోకి దిగారు. యూనియన్‌గా ఏర్పడి వ్యాపారం చేస్తున్నారు. అయితే అధికారుల అండతో ఈ వ్యాపారులు అక్రమ మైనింగ్, ఎగుమతులకు తెరలేపారు. దీనిపై కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గతంలోనే సీబీఐకి ఫిర్యాదు చేశారు. రూ. 749 కోట్ల సీనరేజీ (రోయల్టీ) నిధుల ఎగవేతతోపాటు రూ. వేల కోట్ల విలువైన అక్రమాలపై ప్రధాని నరేంద్ర మోదీ కార్యాలయం పీఎంవో దృష్టి సారించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా సీబీఐ, ఎన్‌జీటీ, జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ విభాగాలకు ఫిర్యాదులు అందడంతో త్వరలోనే కేంద్ర దర్యాప్తు బృందాలు జిల్లాకు రానున్నాయి. ఈ గ్రానైట్ స్కాం కేవలం చిన్న మొత్తం కాదు ? ఇది భారీ ఎత్తున జరిగిన అక్రమాల సమూహం. రూ. 749 కోట్ల రాయల్టీ నిధులు ప్రభుత్వానికి చెల్లించకుండా మోసం చేశారు. రూ. వేల కోట్ల విలువైన గ్రానైట్ అక్రమంగా తవ్వి, అమ్మకం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. విదేశీ మారకద్రవ్య నిబంధనల (ఫెమా) ఉల్లంఘనపై కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలు, అవినీతిపై ప్రధాని కార్యాలయం దృష్టికి రావడంతో పాటు, ఈ కేసును అనేక కేంద్ర సంస్థలకు ఫిర్యాదు చేశారు. సీబీఐ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు చేస్తోంది. ఎన్‌జీటీ కూడా పర్యావరణ నిబంధనల ఉల్లంఘనపై



విచారణ జరుపుతోంది. జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ పన్ను ఎగవేత, ఆర్థిక మోసాలపై విచారణ జరుపుతుంది. ఫెమా ఉల్లంఘనపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. తెలంగాణ విజిలెన్స్ శాఖ ఈ కేసుపై సమగ్ర నివేదిక తయారు చేసింది. లైసెన్స్ లేకుండా, పర్యావరణ అనుమతులు లేకుండా గ్రానైట్ తవ్వకాలు జరిపినట్లు తెలిపింది. వసూలు చేసిన రాయల్టీ నిధులు ప్రభుత్వ ఖజానాకు చేరకుండా దారి మళ్లించారని పేర్కొంది. మైనింగ్ శాఖ, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడించింది. గ్రానైట్ బ్లాకులను అక్రమంగా ఇతర రాష్ట్రాలు, విదేశాలకు తరలించడంలో రవాణా శాఖ అక్రమాలు చేసినట్లు తెలిపింది. ఈ కేసులో అత్యంత కీలకమైన అంశం ఫెమా (విదేశీ మారకద్రవ్య నిబంధనల చట్టం) ఉల్లంఘన. గ్రానైట్ ఎగుమతుల ద్వారా వచ్చిన విదేశీ మారకద్రవ్యం సరైన ఛానల్స్ గుండా రాలేదు. విదేశీ ఖాతాల్లో డబ్బు దాచిపెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇది కేవలం రాష్ట్ర స్థాయి నేరం కాదు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com